రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా బోయనైనా కాకపోతిని పుణ్యచరితము పాడగా

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా బోయనైనా కాకపోతిని పుణ్యచరితము పాడగా

పడవనైనా కాకపోతిని స్వామికార్యము తీర్చగా పాదుకైనా కాకపోతిని భక్తిరాజ్యమునేలగా

అడవిలోపల పక్షినైతే అతివ సీతను కాంచనా అందువలన రామచంద్రుని అమితకరుణను నోచనా

అడవిలోపల పక్షినైతే అతివ సీతను కాంచనా అందువలన రామచంద్రుని అమితకరుణను నోచనా

కడలిగట్టున ఉడతనైతే బుడతసాయముచేయనా కాలమెల్ల రామభద్రుని వేలిగురుతులు మోయనా

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా బోయనైనా కాకపోతిని పుణ్యచరితము పాడగా

కాకినైనా కాకపోతిని ఘాతుకమ్మును చేయుచూ గడ్డిపోచను శరము చేసే ఘనత రాముడు చూపగా

కాకినైనా కాకపోతిని ఘాతుకమ్మును చేయుచూ గడ్డిపోచను శరము చేసే ఘనత రాముడు చూపగా

మహిని అల్పజీవులే ఈమహిమలన్నీ నోచగా మనిషినై జన్మించినానే మత్సరమ్ములు రేపగా

మద మత్సరమ్ములు రేపగా

పడవనైనా కాకపోతిని స్వామికార్యము తీర్చగా పాదుకైనా కాకపోతిని భక్తిరాజ్యమునేలగా

రాయినైనా కాకపోతిని రామపాదము సోకగా బోయనైనా కాకపోతిని పుణ్యచరితము పాడగా

www.telugulyrics.org



Contributed By: Mohini Somavajhala